# తగులుబడి చూచుకొనుట

## Counting the Cost

పాఠ్యోద్దేశము : దేవుని బిడ్డగా ఉన్న వ్యక్తిగత విలువ క్రమశిక్షణాయుతమైన తర్ఫీతును కోరుతుంది. లోకగుర్తింపును మరియు బిరుదు, ప్రధాన ములను ఎలా వదులుకొనవలెనో చూపించుట.

లేఖన భాగము : లూకా 14:25-35.

## ఈ మూడు ఉపమానములు చదువుటకొరకైన చారిత్రక విశ్లేషణ

స్థలము : గలిలయ మరియు యెరూషలేము ప్రాంతము మధ్య ఒకచోట మార్గ మధ్యము నందు (లూకా 9:51, 19:1).

సందర్భము : గొప్ప బాధలను ఓర్చుకొనుచు ఆయనను వెంబడించుచున్న జన సమూహము రెండవరకపు నేలయైయున్నారని యేసు యెరిగి యుండవచ్చును (లూకా 8:13). వారు దేవుని రాజ్యమునందలి జీవితమును గూర్చి ఆయన బోధలను ఆలకించుటకు సరియైన సమయమును కలిగియున్నారు. అయితే, "పాటించుటకంటే బోధించుట సులువు"అని వారు అర్థము చేసుకొనవలెనని యేసు కోరెను. వారు నిలుచున్న రకపు నేలనుండి నాల్గవరకపు నేల అగుటకు తమ జీవితములను పునర్ నిర్మించుకొనుటకు తమ విశ్వాసమునకు గొప్ప పరీక్షను అది కోరుచుండెను. (లూకా 8:15).

సమయము : భూమిపై యేసు యొక్క సువార్త పరిచర్యలోని చివరి సంవత్సరము నందలి ఒక సమయము కావచ్చును.

శ్రోతలు : గొప్ప జనసమూహములు, లూకా 14:25.

లక్ష్యము : దేవుని రాజ్యమును గూర్చిన యేసుబోధలను ప్రజలు అభినందిం చుట నుండి నాల్గవ నేల అగుటలోని మూల్యమును లెక్కించునట్లు చేయుట. అంతకు తక్కువైనది కాలమును వృధాచేయుటని క్రీస్తు బోధించెను. అందుచేత, ప్రజలు "అల్పకాలము పాప భోగము అనుభవించు"చున్నారు. (హెబ్రీ 11:25). వారు మూడవ రకపు నేలపై వుండునట్లు యేర్పాటు చేసుకొనినట్లయితే (లూకా 8:14) ఈ లోకమునందు వుండుట వారికి మెరుగుగా అనిపించును. మనము యుద్ధములో విజయము సాధించలేకపోయినట్లయితే, యుద్ధమును మాని వేయుట మంచిది.

## ఉపోద్ఘాతము

ఒక వ్యక్తి లోకపరిధి నుండి దేవుని రాజ్యములోనికి ప్రవేశించి నప్పుడు అతడు లేదా ఆమె చేసుకోవలసిన అనేక సవరణలు కలవు. ఈ సవరణలలో అనేకము దేవుని పట్ల, ఇతర ప్రజలపట్ల మరియు తనపట్ల వున్న వైఖరిలో మార్పులైయున్నవి. దేవుడు ఆత్మయై యున్నాడు అను సత్యము యొక్క అర్థము, క్రైస్తవులు ఆత్మ సంబంధమైన, దైవికమైన దృకథమును యేర్పరచుకొనవలెను. మన స్థానమును మరియు స్వాస్థ్య ములను మనము తిరిగి లెక్కించుకొనవలెను. మనము స్థానము (ఉద్యోగము) మరియు స్వాస్థ్యములు లేకుండ "మనము" అనగానేమిటో గుర్తించుటకు యిబ్బంది పడుచున్నాము. యేసు వెర్రివాడైన ధనవంతుని గూర్చిన తన ఉపమానమునందు సరియైన వైఖరిని బోధించెను. లూకా 12:13-23 చూడుము.

మనము దేవుడు ఆత్మయైయున్నాడని మరియు ఆయన యొక్క ఆత్మీయ రాజ్యమును గుర్తించకపోయినట్లయితే, సాతాను నుండి వచ్చు దాడిచే మనము హాని నొందుదుము. దురాశ, సాతాను మనలను బందీగా తీసుకొనిపోవు మార్గమైయున్నది. భౌతిక సంబంధమైన ధనము మరియు మరింత ధనము కొరకైన దురాశ విగ్రహా రాధనను కలుగజేయును (కొలొస్స 3:5). ఈ అతి ప్రాముఖ్యమైన పాఠమును తెలసు కొనుటకు వెర్రివాడైన ధనవంతుడు చనిపోవలసి వచ్చెను. అతడు భౌతిక సంబంధమైన లోకముతో గుర్తించబడెను మరియు తన ఆత్మను పోగొట్టు కొనెను. అతడు ఆత్మ సంబంధమైన దానితో కూడా గుర్తించబడియుండి వుండవలసినది. భౌతిక మరణము అనేక పాఠములను వెల్లడిచేయును, వాటిని మనము బ్రతికివున్నప్పుడే తెలసికొన వలెనని ప్రజలను యేసు కోరుచున్నాడు. (మత్తయి 10:28).

యేసు ఉపమానములు మూడవ భాగమునందలి మొదటి తొమ్మిది పాటములు దేవునిపట్ల, మానవునిపట్ల మరియు తనపట్ల మన వైఖరులను క్రైస్తవులు సవరించు కొనుటలో సహాయముచేయుటకు అందించబడెను. ఆ పాఠములన్నిటిని ఒకసారి పునఃశ్చరణచేయుట ఈ ఉపమానమునందు యేసు బోధించిన పాఠమును అర్థము చేసుకొనుటకు మనకు సహాయము చేయును. ఎందుచేతననగా ఆ ప్రతి ఒక్కపాఠము మన వైఖరిని మార్చుకొనుట యొక్క వెలను మనము లెక్కించు నట్లు చేయుచున్నది. మన పాఠము యొక్క ఉద్దేశమును అనుసరించి ప్రతిపాఠము యొక్క క్లుప్త సమీక్ష చేయు పద్ధతిలో ఈ పాఠము అందించ బడెను.

## పాఠము

మూడవభాగము నందలి మొదటిపాఠము యొక్క ఉద్దేశము మనము మనలోక స్థానముల నుండి మరియు ఆస్థిపాస్తుల నుండి వేరుచేయబడిన తరువాత "మనలను" మనము

చూచుకొనినప్పుడు నిజజీవితముతో మనము ఎట్లు గుర్తించబడుదుమో చూపించుట. గుర్తింపు యొక్క ప్రాముఖ్యతను ఎవ్వరు కాదనరు. అయితే, ప్రశ్నయేమై యున్నదనగా దేనితో లేదా ఎవరితో మనము గుర్తించబడితిమి? మన మందరము దేవునితో మరియు ఆత్మీయరాజ్యముతో గుర్తించబడుదుము లేదా లోక సంస్కృతితో మరియు భౌతికరాజ్యముతో గుర్తించబడుదుము. కొందరు ప్రజలు రెండింటితో గుర్తించ బడుటకు ఇబ్బంది పడుదురు (1 కొరింథి 3:1). యేసు శిష్యత్వపు వెలను లెక్కించుటను గూర్చిన తన ఉపమానమును అందించుటకు ముందు తన శిష్యులుగా వుండుటకు ఆశపడువారు రెండు గుర్తింపులు కలిగివుండు అవకాశమును తీసివేసెను. ఆయన జన సమూహములకు ఈక్రింది మాటలు చెప్పినప్పుడు ఎటువంటి అను మానము లేకుండను జాగ్రత్తగా వినునట్లు చేసెను.

*ఎవడైనను నా యొద్దకు వచ్చి తన తండ్రిని తల్లిని భార్యను పిల్లలను అన్నదమ్ములను అక్క చెల్లెండ్రను తన ప్రాణమును సహా ద్వేషింపకుంటే వాడు నాశిష్యుడు కానేరడు. లూకా 14:26.*

నేటికి, ఈ లేఖనభాగము నందలి కఠినమైన భాషను మనము జాగ్రత్తగా మనస్సుపెట్టునట్లు చేయును. "ద్వేషము" అను తెలుగుపదము "మిసెయ్" అను గ్రీకుపదము నుండి అనువదించబడెను మరియు అది "ఇతరులపట్ల అసూయను మరియు అసమర్థనీయమైన ఆలోచనను" వివరించును. యేసు తను పండ్రెండుమంది శిష్యులతో ఈ క్రిందివిధముగా చెప్పినప్పుడు దాని అర్థము ఇదైయున్నది. "మీరు నా నామము నిమిత్తము అందరిచేత ద్వేషించబడుదురు." (మత్తయి 10:22). ఏది యేమైనప్పటికీ, ఒక ఆలోచనలో ఒక పదము యొక్క అర్థమును గ్రహించుట కొరకైన మొదటి నియమము "పదమును ఉపయోగించుచున్న వ్యక్తి యేభావముతో ఉపయోగించెనో దానియొక్క అర్థము అదైయున్నది," అను వాస్తవమును అంగీకరించ వలెను. యేసు "ద్వేషము"నకు ఉపయోగించిన అదే గ్రీకుపదమును "ఎవడును ఇద్దరు యజమానులకు దాసుడుగా నుండనేరడు. అతడు ఒకని ద్వేషించి యొకని ప్రేమించును లేదా యొకని పక్షముగా నుండి యొకని తృణీకరించును" అని చెప్పినప్పుడు ఉపయోగించెను మత్తయి 6:24. ఇక్కడ అంశము యేమిటనగా దేవుని కొరకు లేదా భౌతిక సంగతుల కొరకు సేవచేయుటకు తమ జీవితములను అంకితము చేయు ప్రజలను గూర్చినది. ఈ సందర్భములోని "ద్వేషము" అను పదము లూకా 14:26 వ॥ నందలి అర్థము యేసు మత్తయి 10:22నందు ఈ పదమును వాడినట్టుగా "సాపేక్షముగా దాని కన్న మేలైనది" మరియు "అసూయ మరియు అసమర్థనీయమైన భావనలు" కాదు.

మన ఆత్మ దేవుని దగ్గరనుండి వచ్చెనని మరియు మనము దేవుని దగ్గరకు తిరిగివెళుదుమని యెరుగుదుము. మన శరీరములు మన తల్లిదండ్రుల నుండి భౌతికముగా రూపొందెను (ప్రసంగి 12:7). మన ఆత్మలు నిత్యమైనవి, గనుక మన తల్లిదండ్రులకంటే దేవుని సేవించుట "సాపేక్షముగా మెలైయున్నది." మనము మన భౌతిక కుటుంబ ములకు సేవచేయరాదు అని దీని అర్థముకాదు. 1తిమోతి 5:8 చూడుము. మన తల్లిదండ్రులపై తొలినాళ్ళలో ఆధారపడినప్పటికిని, మన ఆత్మీయ గుర్తింపును యేర్పరచుకొనుట ఉన్నతమైనది. మనము తిరిగి గుర్తించుకొనుటకు ముందు మనము వెలను లెక్కించుకొనవలెను, ఎందుచేతననగా మనము "మధ్యలో చిక్కుకుపోతిమా" మనము అస్పష్టమైన క్రైస్తవ భక్తిని కలిగి యుందుము - ఇటువంటి సమస్య మనలో అనేకులకు కలదు. ఇది మన పరిశుద్ధతకు హానికరమైయుండును (1 పేతురు 1:13).

మన జీవితములలో పెద్దయుద్ధమును ఎదుర్కొనునప్పుడు వెలను లెక్కించుట కొరకైన మన అవసరతను నొక్కిచెప్పుటకు ఆయన ఉపమానము చెప్పుటకు ముందు జనసమూహములకు మరొక ప్రశ్న వేసెను. ఆయన ఈలాగు చెప్పెను.

*మరియు ఎవడైనను తన సిలువను మోసికొని నన్ను వెంబడింపని యెడల వాడు నా శిష్యుడు కానేరడు. లూకా 14:27.*

"తన సిలువను మోసికొను"టకు ఆధునిక పదజాలము అనుకూలవర్తనుడుగా నుండుట అని అర్థము. అనగా దీని అర్థము మనము తీసుకొన్న సొంత నిర్ణయాలకు మనము బాధ్యత వహించవలెను. మనము పరిపక్వతను చేరుకొనిన తరువాత ఇక ఎంతమాత్రమును మన తల్లిదండ్రులకు మరియు మనము పెరిగిన సంస్కృతికి దాసులుగానుండము. "అది క్రీస్తు మనలను విడిపించిన స్వాతంత్ర్యము కొరకైనది" గనుక, మనము యేసుచే మరియు బోధించబడి వెల్లడిచేయబడిన జీవనియయమును అనుసరించి మన జీవితములను జీవించుటకు ఎంచుకొంటిమి (గలతీ 5:1; 13-14; రోమా 8:1,2). మన ప్రభువైన యేసుక్రీస్తు నామమునందు, మనము ఎంచుకొన్న ఎంపికల బాధ్యతలను చేపట్టితిమి, అయితే అదే సమయములో మనము ఎంచుకొన్న ఎంపికల ఫలితముల యొక్క వెలను లెక్కించవలెను మరియు అంగీకరించవలెను. యాకోబుకు రాహేలు కనిన యోసేపు, దేవుని యొక్క నైతిక సూత్రములను బట్టి తను యేర్పరచుకొన్న నిశ్చిత అభిప్రాయమును ఆధారముచేసుకొని పోతీఫరు భార్య యొక్క అనైతికమైన చొరవ నుండి పారిపోవుటకు ఎంచుకొనిన యవ్వనస్థుడు అనుకూల వర్తనుడుగా నున్న ప్రవర్తనకు ఒక ఉదాహరణ (ఆది. 39:1-20). అతను ఎంచుకొన్న ఎంపిక ఫలితము "కొద్దికాలము ఖైదీగాచేసెను." అతని యొక్క నిర్ణయము, ఆలాగు చేయుటవలన ఫలితముగా వచ్చువాటిపై లేదా ఇతరుల యొక్క ఆలోచనలపై ఎట్లు ఆధారము చేసుకొనలేదో దయచేసి జాగ్రత్తగా గమనింపుము. అతడు "తన సిలువ నెత్తుకొనెను." అతడు విశ్వాసముంచిన దేవుని యొక్క నైతిక నియమములను ఆధారము చేసుకొని తన ఎంపికను అతను ఎంచుకొనెను.

రెండవపాఠము నందలి మంచి సమరయుడు తన సిలువనెత్తుకొనిన వ్యక్తి యొక్క ఉదాహరణ. అతడు కనికరము కలవాడైయుండెను మరియు అతడు యాజకుని మరియు లేవీయుని యొక్క మాదిరిని వెంబడించుట కంటే తన శీలము యొక్క అంతరంగ స్వభావము పై ప్రవర్తించుటకు అతడు ఎంచుకొనెను. యాజకుడు మరియు లేవీయుడు నైతిక ప్రవర్తన కొరకు అధికారపూర్వకమైన గురుతులైయున్నారు. అయితే, సమరయుడు తన జీవితము ఎట్లు నడచుకొనవలెనో వారు వ్రాయునట్లు అనుమతించ లేదు. అనేకమంది ప్రజలు చేయుచున్నట్టుగా లోకసంబంధమైన సంగీతమునకు తగ్గట్టు అతడు నాట్యముచేయలేదు (రోమా 12:2). అతడు తన సిలువనెత్తుకొనెను మరియు దొంగలచే దోచుకొనబడిన వానికి పొరుగువాడాయెను. ఫలితముగా, అతడు యెరికో మార్గమున దీనిని యెదుర్కొనుటకు కనికరముగల హృదయమును కలిగియుండుట యొక్క వెలను అతడు లెక్కించుకొనెను మరియు వెలను చెల్లించుటకు సిద్ధముగా నుండెను. ఈ విషయంలో అతనికి కొద్దిగా ధనము మరియు సమయము ఖర్చు అయ్యెను. అతడు వెలచెల్లించెను మరియు "ఎవడు నా పొరుగువాడు" అను ప్రశ్నకు యేసు చెప్పిన నిర్వచనముచే పొరుగువానిగా గుర్తించబడి యుండుటకు అర్హుడయ్యెను. మోషే ధర్మశాస్త్రము తమవలె తమ పొరుగువారిని ప్రేమించవలెనని ప్రజలకు ఆజ్ఞాపించెను. మనము పరలోకరాజ్యములో గొప్ప వారిగా పిలువబడునట్లు మనము ధర్మశాస్త్రమును నెరవేర్చవలెనని యేసు చెప్పెను. మత్తయి 5:17-20; రోమా 13:8; మత్తయి 22:37-40 చూడుము. ధర్మ శాస్త్రమును నెరవేర్చునట్లు క్రైస్తవులు దాని నుండి విడుదల నొందిరి. రోమా 7:1-4, 8:1-4 చూడుము.

మూడవ పాఠమునందు క్షమాపణ యొక్క ప్రాముఖ్యతను గూర్చి మనము నేర్చుకొంటిమి. క్రైస్తవుల యొక్క ఒక లక్ష్యము లోకమునందు మరింత దైవప్రేమను (అగాపె, agape) పురికొల్పుటయైయున్నది. ఇట్లు ప్రవర్తించుట ప్రస్తుత కాలమునకు అవసరమైయున్నది. ప్రేమించునట్లు ప్రజలను పురికొల్పుటకు యేసు మనకు ఒక సూత్రమును అనుగ్రహించెను.

> *ఆమె విస్తారముగా ప్రేమించెను గనుక ఆమె యొక్క విస్తార పాపములు క్షమించబడెనని నీతో చెప్పుచున్నాను. ఎవనికి కొంచెముగా క్షమింపబడునో, వాడు కొంచెముగా ప్రేమించునని చెప్పెను.*
> *లూకా 7:47.*

ప్రేమను పురికొల్పు లక్షణము క్షమాపణైయున్నది. మనము ప్రేమించలేని (అగాపె, agape) స్థితిలో వున్నప్పుడు ఆయన మనలను క్షమించెను. రోమా 5:6-8 చూడుము. యేసు యొక్క ప్రేమ మనము క్షమించుటచే ఇతరులను ప్రేమించునట్లు క్రైస్తవులకు శక్తినిచ్చును మరియు ప్రేమ ఉ నికి లేనిచోట ప్రేమను పుట్టించును. క్రైస్తవుల యొక్క వెల యేమై యున్నదనగా ఇతరులను క్షమించుట ద్వారా మనము మొదట పెట్టుబడిని పెట్టవలెను (మత్తయి 5:23,24). మనము క్షమించు వ్యక్తిప్రతిగా ప్రేమతో స్పందించక పోవచ్చును (1 పేతురు 3:15,16). తమ శత్రువులను ప్రేమించు శక్తి లేని పాపులకు యేసుక్రీస్తు ద్వారా దేవుని యొక్క క్షమాపణా వర్తమానమును సువార్తికులు బోధించవలెను. ప్రేమను (అగాపె) కలిగియున్న క్రైస్తవులు సువార్త ప్రకటన పనిచేతురు. మత్తయి 5:43-48 చూడుము.

నాల్గవ పాఠము యొక్క ఉద్దేశము మనము మహిమనొందుట కొరకైన సహజ కోరికను తృప్తిపరచు మహిమను పొందబోవుటకు ముందు ఘనత నొందుస్థానమును ఎట్లు చేరుకొందుము మరియు సాంఘికముగా అంగీక రించబడుదుమో చూపించుట. ఘనత అనగా అర్థము "విలువ కలిగివుండుట," అందుచేత దేవునికి, ఇతరులకు మరియు మనకు మనము విలువగలవారమై యున్నాము. దేవుడు మానవులను "ఘనత నొందు స్థానము" కొరకైన సహజకోరిక మరియు ఆస్థానమును మనము సాధించినందులకు "ఇతరుల కంటె ప్రముఖులము"గా సాంఘిక అంగీకారము నొందు దమను సహజకోరిక ఈ రెండు గలవానిగా నిర్మించెను. ఈ రెండు సహజకోరికలు తీర్చబడు కార్యక్రమములో మనము ప్రవేశించినప్పుడు మహిమ నొందుట కొరకైన మన సహజకోరికను మనము తృప్తి పరచుకొందుము. యేసు మనకు ఘనతనొందు స్థానమును సాధించుట ఎట్లో మరియు ఈ రెండు సహజ కోరికలు తీర్చబడు రీతినిబట్టి ఇతరులచే అంగీకరించ బడుటను బోధించెను మరియు ఫలితముగా, మహిమ నొందుట కొరకై దేవుడు మనలో పెట్టిన ఉన్నతమైన సహజ కోరికను తృప్తిపరచు కొందుము (1 కొరింథి 2:7). ఈ క్రింద పేర్కొన్న లేఖనభాగము నందు యేసుచేపేర్కొన్న మొత్తము వృత్తాంతమంతయు మహిమ నొందుటకొరకైన మన సహజకోరికను తృప్తిపరచును.

> *అయితే నీవు పిలువబడినప్పుడు, నిన్ను పిలచినవాడు వచ్చి - స్నేహితుడా, పైచోటికి పొమ్మని నీతో చెప్పులాగున నీవు పోయి కడపటిచోటున కూర్చుండుము. అప్పుడు నీతో కూడ కూర్చుండువారందరి యెదుట నీకు ఘనత (డోక్సా - గ్రీకు), కలుగును.*
> *లూకా 14:10.*

ఇక్కడ జ్ఞాపకముంచుకోవలసిన అంశము యేమైయున్నదనగా, మహిమను చేరుకొనినప్పుడు, మనము చేరుకొనిన స్థానమునందు ఇతరులయొక్క అంగీకారమును మనము కలిగియుండవలెను. మానవులకు సేవచేయుటనుబట్టి సరియైన రీతిలో మాత్రమే వారియొక్క అంగీకారమును సంపాదించగలము. ఇది మనము చెల్లించ వలసిన వెలయైయున్నది. క్రైస్తవులు ఘనతనొందుటను సాధించుటకు సేవా జీవిత మునకు మనలను మనము తగ్గించుకొనవలెను (రోమా 6:12,13). సమస్త ప్రజలు మహిమ నొందుట కొరకైన సహజకోరికతో సృజించబడిరి, అయితే శక్తిగల ఈ సహజ కోరికను తృప్తిపరచుకొనుటకు యేసు యొక్క జీవ నియమమునకు కట్టుబడి వుండుటకు అనేకులు సిద్ధముగాలేరు. అందుచేత, అనేకమంది మానవులు తన సహచరులతో కలసి మహిమనొందుటకు తమ ఇతర మార్గములను వెదకుటలో ప్రయాసపడుచున్నారు. వారు వెలను చెల్లించుటకు సిద్ధముగా లేరు, కాని వారు మహిమనొందుట కొరకైన పోరాటము నందు తమ్మును తాము ఇప్పటికీ పోరాటమునకు గురిచేసుకొనుచున్నారు.

విశ్వాసముగల క్రైస్తవులు "ఘనత నొందు స్థానము"ను సాధించుటకు ఇతరులకు సేవచేయుటలోని వెలను లెక్కించుకొనిరి, ఫలితముగా, మనలను ఆ స్థానము నందు పెట్టినవారికి సేవచేయుటకు మరింత శక్తిని మరియు అవకాశమును మనము కలిగి యుందము. మన పాత్రలన్నియు, అవేవనగా సంఘమునందు, ఇంటినందు, సమాజమునందు ఈ "ఘనతనొందు స్థానము"తో గుర్తించబడుదుము. ఇతరులకు మనము సేవచేయుటను ప్రారంభించుటతో, మనము ఐదవపాఠమునకు వెళ్ళితిమి, దేవుని పిల్లలు సేవకులైయున్నారు, అని ఈ పాఠమునకు పేరుపెట్టబడెను.

మనము సేవకుల పాత్రను అంగీకరించుటను మరియు "మొదటివారు కడపటి వారగుదురు మరియు కడపటివారు మొదటివారగుదురు" అను నియమమును అంగీకరించుట ఎట్లో మనము నేర్చుకొంటిమి. దేవుడు సార్వభౌముడై యున్నాడు అనునది సరియైన వైఖరియైయున్నది. ఆయన సంకల్పమును నెరవేర్చుటకు అది ఆయన సృజించుకొనిన ప్రపంచమైయున్నది. దేవుని యొక్క ఉద్ధేశ్యము మన కొరకైన కుమారత్వమైయున్నదని క్రైస్తవులు అర్థము చేసుకోవలెను అందునుబట్టి, తీర్పునందు మన దత్తపుత్రత్వము పూర్తిచేయబడేంత వరకు సేవకుని పాత్రను ఇప్పుడు నెర వేర్చుటకు మనము ఆశతో సిద్ధముగానున్నాము (హెబ్రీ 10:35-36). ఇది ప్రస్తుతము సేవకుడు ఆశించు ఘనతను మనకు ఇచ్చును మరియు దేవునితో నిత్యత్వమునందు మహిమనిచ్చును - మరియు ప్రస్తుతము కొన్ని సందర్భములలో మహిమను ఘనతను కలుగజేయును. దేవుడు ఇతరులను ఆశీర్వదించినప్పుడు మనము అసూయపడరాదు, ఎందుచేతననగా దేవుడు సరఫరాచేయుటలో ఖాళీ అయిపోడని మనము యెరుగుదుము. ఆయన, వారి యొక్క ప్రత్యేకమైన అవసరతల నిమిత్తము చేయునని మనము యెరుగుదుము. సమస్తమును ఆయనకు ఇష్టమైనరీతిగా చేయుట దేవునికి చెందునని మనకు తెలియును, అయితే, ఆయన ప్రజలను బాధపెట్టడని మనము యెరుగుదుము. సేవకులకు ప్రోత్సాహకాలు అందించుట కొరకు లోక సంస్కృతి సీనియారిటీ, వయస్సు, వర్గము, వ్యక్తిగత సామర్ధ్యము మరియు ఇతర పద్ధతులను ఉపయోగించుచుండగా, దేవుని రాజ్యములోనికి బదలీ చేయబడుటను వెదకుటకు ముందు దేవుని పిల్లలుగా వుండుటకు ఆశపడువారు ఈ క్రింది ఒప్పుకోలును అంగీకరించుట కొరకైన వెలను లెక్కించవలెను (కొలొస్స. 1:13,14).

> *నాకిష్టము వచ్చినట్టు నా సొంత సొమ్ముతో చేయుట న్యాయము కాదా? నేను మంచివాడనైనందున నీకు కడుపుమంటగా ఉన్నదా అని చెప్పెను. ఈ ప్రకారమే కడపటివారు మొదటివారగుదురు, మొదటివారు కడపటి వారగుదురు.* *మత్తయి 20:15,16.*

ఆరవపాఠము నుండి క్రైస్తవులు ఒక ప్రత్యేకమైన సేవకులైయున్నారని మనము తెలసికొందుము. మనము లోక సంస్కృతి నుండి మన తండ్రిని సేవించుటకు బైటకు వచ్చిన దత్తపుత్రులము మరియు దత్త కుమార్తెలమైయున్నాము (2 కొరింథి. 6:16-18). అందుచేత, మనము భూమిమీద దేవుని యొక్క కార్యములపై గృహ నిర్వాహకులుగా బాధ్యతను చేపట్టితిమి. మన గృహనిర్వాహకత్వము యేమై యున్న దనగా ఇతరులకు సేవ చేయుట ద్వారా మన భవిష్యత్తును భద్రపరచుటకు ఈ లోకమును మనము ఉపయోగించునట్లు దేవుడు అనుమతించుట. ఈ లోకముపట్ల సరియైన వైఖరి యేమైయున్నదనగా అది శిక్ష విధింపబడినది . ఆదాము మరియు హవ్వలు నిబంధన మీరినప్పుడు దేవుడు దానిని నాశన మొందునట్లు గురిచేసెను (రోమా 8:18-25). అందుచేత, మనము ఈ లోకమును మన భవిష్యత్తు నందలి స్వాస్థ్యమైయున్న నిత్యత్వపు గృహమును భద్రపరచుకొనుటకు ఉపయోగించుకొందము (లూకా 16:12; యోహాను 14:1-3). ఈ భౌతికలోకము "దహించిపోవుటకు యెదురు చూచుచున్న గృహము" గనుక ఈ భౌతికలోకము పట్ల మనము అంటిపెట్టుకొనునట్లు ప్రేమ పెంచుకోరాదు. 2 పేతురు 3:8-13 చూడుము. అనేకమంది ప్రజలు విశ్వాసము ద్వారా ఈ ఉపమానము యొక్క వాస్తవమును అంగీకరించుట యొక్క విలువ వారు చెల్లించవలసిన దానికంటే ఎక్కువైయున్నది. ఈ ఉపమానమునందు పేర్కొన్న అంశములను అనేకులు అంగీకరించిరి, కాని, హెబ్రీ క్రైస్తవుల వలె, వారు ఓర్పులేనివారై యుండిరి మరియు తమ విశ్వాసమును తీసి పారవేయు ప్రమాదములో వున్నారు (హెబ్రీ 10:32-39).

> *అన్యాయపు సిరివలన మీకు స్నేహితులను సంపాదించుకొనుడి ఎందుకనగా ఆ సిరి మిమ్మును వదలిపోవునప్పుడు వారు నిత్యమైన నివాసములలో మిమ్మును చేర్చుకొందురని మీతో చెప్పుచున్నాను.*
> *లూకా 16:9*

"నేను ఎప్పుడు ఎన్నడు విడచిపెట్టను?" అను వైఖరిని అలవరచుకొనుట యొక్క మూల్యంమేమైయున్నది. యేసు తన సువార్త పనిని విడచిపెట్టుటకు బదులుగా సిలువపై మరణించెను, అప్పుడు కూడా ఆయన ఈలాగు ప్రార్థించెను, "నాతండ్రీ, సాధ్యమైతే ఈ గిన్నె నాయొద్దనుండి తొలగిపోనిమ్ము, అయినను నా యిష్ట ప్రకారము కాదు నీ చిత్త ప్రకారమే కానిమ్మని ప్రార్థించెను" (మత్తయి 26:39). అపొస్తలుడైన పౌలు ఈలాగు చెప్పెను, "నిశ్చయముగా నా ప్రభువైన యేసుక్రీస్తును గూర్చిన అతిశ్రేష్టమైన జ్ఞానము నిమిత్తమై సమస్తమును నష్టముగా ఎంచుకొనుచున్నాను" ఫిలిప్పీ 3:8. యోబు యొక్క భార్య "దేవుని దూషించి మరణము కమ్ము" అని అతనికి సలహా యిచ్చెను. యోబు 2:9. యేడవపాఠము నందలి మన పతనము నుండి మనము ఎంపిక చేసుకొను శక్తిని కలిగియున్నామని గ్రహించితిమి. ఎంచుకొను సంపూర్ణ జ్ఞాన వివేచన గల హక్కును అనుగ్రహించి దేవునిచే సృజించబడిన జీవి కేవలము మానవాళి మాత్రమే. మనము ఎంచుకొను వాటి విషయంలో మనము బాధ్యులమై యున్నాము. యేసు ఉపదేశించి నట్లుగా, మనము ప్రార్థించగలము. మనము మాని వేయగలము. (లూకా18:1).

దేవుడు ప్రకృతి నియమములను మార్చును, మార్చగలడు మరియు మార్చెను. "ఆయన చిత్తప్రకారము మనము అడిగినట్లయిన" మన అవసరతను ఆయన ఆల కించునని మనమెరుగుదుము. 1యోహాను 5:14. దేవుడు సృష్టిని తరచుగా మార్చడనుట వాస్తవమైయున్నది, కాని పరిశుద్ధాత్మ సహవాసము కొరకు అడుగువారికి పరిశుద్ధాత్మను మన పరలోకపు తండ్రి అనుగ్రహించునని యేసు మనకు వాగ్దానము చేసెను. యేసు పరలోకమునకు వెళ్ళిపోయిన తరువాత ఆయన రక్తముచే పరిశుద్ధపరచబడిన వారిని గూర్చి మాట్లాడెనని మనము భావించగలము. (యోహాను 7:37-39). వెలను యే మాత్రము లెక్కించకుండ ఒక విషయంలోనికి చాలాదూరము వెళ్ళుటకు నిర్ణయించు టను గూర్చి మరియు అప్పుడు "నడి సముద్రంలో" లో మన మనస్సును మార్చు కొనుటను గూర్చి యేసు మనలను హెచ్చరించెను. ఈ నియమును యోబు, పౌలు, యేసునకు కూడా అన్వయించుటచే మనము అర్థము చేసుకొనగలము. తమ పనిలో కొద్దికాలము గతించిన పిమ్మట వారు తమ హృదయమును మార్చుకొని వెనుదిరిగి నట్లయితే వారియొక్క వృత్తాంతములన్నియు యెంత విచారకరముగా నుండెడివి. పరిశుద్ధాత్మతో సహవాసము కలిగివున్న విశ్వాసముగల క్రైస్తవుడు విలువగల ఎటువంటి లక్ష్యమునయినను విడచిపెట్టుటకు ఎటువంటి కారణమును కలిగివుండడు. మనము మన పరలోకమందున్న తండ్రికి యేసు క్రీస్తు మరియు పరిశుద్ధాత్మ సహవాసము ద్వారా మన ప్రార్థనలచే విజయము సాధించు సమూహమై యున్నాము (2 కొరింథి. 13:14).

యెనిమిదవ పాఠము యొక్క ఉద్దేశము సంఘము నశించిపోయిన వారికొరకైన పరలోక సైన్య సమూహము పంచుకొనవలెనని మరియు పాపి మారు మనస్సు నొంది నప్పుడు వారితో కలసి ఆనందించుటను చూపించుటైయున్నది. ఏ ఒక్కరు నశించి పోవలెనని దేవుడు కోరడని క్రైస్తవులు యెరిగియున్నారు గనుక, ఎవ్వరు నశించిపోవలెనని మనము కోరుకొనరాదు, ఇప్పటికి సువార్త పరిచర్య కొరకైన ప్రయాస అనేక సంఘములలో చాలా తక్కువగా నున్నది మరియు చాలా మందకొడిగా నున్నది.మనము ఇటువంటి వ్యతిరేఖ భావనను గూర్చి విశ్లేషించు కొనవలసిన అవసరత కలదు.

మనము వెలను లెక్కించిన తరువాత మరియు ఈ లోకమునందు సువార్త ప్రకటించుమని యేసు మనకు అనుగ్రహించిన పనిని కొనసాగించుట, ఓడిపోవు యుద్ధము వంటిదని నమ్మవచ్చును. లేదా అంతకు మించిన తీవ్రమైన ఆలోచనను కలిగియుండవచ్చును, వాస్తవానికి మనము దైవప్రేమను (అగాపె) కలిగియుండలేదు. మనము సాతానుకు వ్యతిరేక యుద్ధములో నిలచుటకు మరియు వాడి బంధము నుండి నశించిన వారిని తిరిగి సంపాదించుటకు ఇట్టి నాణ్యమైన ప్రేమ కనీసము కొద్దిస్థాయి వరకైనను, అవశ్యకమైయున్నది.

దేవునియొక్క ధనము లేకపోవుట సమస్యకాదు. ప్రపంచ వ్యాప్తముగా యేసుక్రీస్తు నామము నందు ప్రతివారము లక్షలాది మరియు కోట్లాది రూపాయలు ఇవ్వబడు చున్నవి. తమ్మును తాము సువార్తికులుగా గుర్తించుకొనిన వ్యక్తుల సైన్యమును మనము కలిగియున్నాము. పరలోకమందున్న తండ్రి మరియు పరలోక సైన్య సమూహము తిరిగివచ్చుటను ఆశతో యెదురుచూడని వేలాది తప్పిపోయిన జన సమూహములపై ఈ సువార్త ప్రకటనా శక్తి (Potential evangelism) ఇంకను ప్రకాశించబడలేదు.

తొమ్మిదవ పాఠమునకు "నీతిమంతుడుగా తీర్చబడిన పాపి" అని పేరు పెట్ట బడెను. ఈ బోధను ఆశ్వాధించునట్లు క్రైస్తవులు వెలను లెక్కించవలసిన అవసరత లేదు. అది దేవునియొక్క కృపచే అందించబడెను. అయితే, ఇది మన ప్రభువైన యేసు యొక్క ఘోరమైన సిలువ మరణము మరియు ఆయన యాజకత్వము కొరకైన అనేక సంవత్సరముల తర్ఫీదును వెలగా చెల్లించెను (హెబ్రీ. 2:14-18). యేసు రక్తము నందలి విశ్వాసముచే మనము నడచుచున్నాము మరియు మనము నీతిమంతులైన ప్రజలయినట్లయితే దేవుడు మనలను లెక్కించును (రోమా 3:21-26; 1 యోహాను 1:7). మనము విశ్వాసము కలిగియుండవలెను మరియు జీవితకాలపు తీవ్రమైన బైబిలు పఠనము మన విశ్వాసము యొక్క వెలయై యున్నది (రోమా 10:17). విశ్వాసము ద్వారా నీతిమంతులుగా తీర్చబడుటను బోధ పనిచేయగలుగుటకు మనకు నాణ్యమైన విశ్వాసము కావలయును, అది మనలను "పరిపూర్ణులుగా" చేయును. (యాకోబు 2:20-24). సంపూర్ణముగా చేసిన విశ్వాసమును కలిగియున్న దానియొక్క వెల మనము అందించు విశ్వాసమైయున్నది (యాకోబు 1:2-4; రోమా 5:3). పేతురు దీనిని బంగారమును శుద్ధిచేయు ప్రక్రియతో ముడిపెట్టెను (1 పేతురు1:6,7).

లోకసంబంధులైన ప్రజలు "శ్రమలు" అను పదమును ఇష్టపడరు. ప్రస్తుతము, మానవజీవితము నందలి ప్రతి విభాగములోను శ్రమను తగ్గించుటకు శాస్త్రీయమైన మరియు పారిశ్రామికమైన పద్ధతులు ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై పనిచేయుచున్నవి. మన అనేక శ్రమలకు "మీటనొక్కితే పనిచేయునవి" మరియు "వేసుకొనుటకు మందు బిళ్లలను" ఇప్పుడు మనము కలిగియున్నాము. క్రైస్తవులు లోకమునందలి ఈ సంగతుల నన్నిటిని తిరస్కరించగలరా? అయితే కొందరు మతశాఖల వారు అట్లు చేయుటకు ప్రయత్నించుచున్నారు. యేసు ఉపమానమును అనుగ్రహించిన తరువాత మన పాఠ్యాంశమునందు దీనిని గూర్చి తెలియజేసెను.

*ఆ ప్రకారము మీలో తనకు కలిగినదంతయు విడిచిపెట్టనివాడు, నాశిష్యుడు కానేరడు. ఉప్పు మంచిదే గాని ఉప్పు నిస్సారమైతే, దేనివలన దానికి సారము కలుగును? అది భూమికైనను ఎరువుకైనను పనికిరాదు గనుక దానిని బయట పారవేయుదురు. వినుటకు చెవులుగలవాడు వినును గాక అని వారితో చెప్పెను.* *లూకా 14:33-35*

మూడవ భాగము నందలి మన పాఠముల నుండి దేవుని నుండి వ్యత్యాసము కలుగజేయు సంగతులను గూర్చిన వైఖరికి సంబంధించిన సంగతులను మనము నేర్చుకొంటిమి. మన పాఠములకు సంబంధించి మనము దేవునికొరకు మానవులకు సేవచేయుటకు సాధనములుగా ఉపయోగించు భౌతిక సంగతుల పట్ల మనము దృష్టించుట అనగా యేసు అర్థము యేమిటో మనము అర్థము చేసుకొందము. మన సంపాదలు, వస్తు సామాగ్రి దేవునికి చెందినవి మరియు మనము ఆయనసంకల్పమును బట్టి ఆయనను సేవించుటకు వాటిని ఉపయోగించునట్లు మహా భాగ్యవంతులమై యున్నాము. మనకు శ్రమలేకుండ ఆయన చెయ్యలేదు, ఎందుచేతననగా ఆయన మానవులను సృష్టించుటకొర్కైన ఆయన సంకల్పము "శ్రమలచే శిక్షణనొందుటను" కోరుచున్నది. హెబ్రి 12:4-13 చూడుము.

ఆయన శిష్యులుగా వుండుట యొక్క వెలను లెక్కించుటకు ప్రజలను హెచ్చరించిన తరువాత, ఇప్పుడు ఆయన శిష్యులుగా వుండుట అనగా క్రైస్తవుల కొరకు అర్థము యేమైయున్నదో వివరించుటకు యేసు ఒక పదమును ఉపయోగించెను. మనము ఉప్పైయున్నాము. అది అర్థము చేసుకొనుటకు కష్టమైన పదము కాదు. మన ప్రస్తుత "సమాచార యుగము" కంటే ముందే ప్రజలు ఉప్పు యొక్క విలువను అర్థము చేసుకొనిరి. మన పాఠము నందలి యేసు యొక్క హెచ్చరిక చివరగా నేను (I) అను అంశమునకు వచ్చెను, నేను దేవుని బిడ్డగా నుండుటకు ఆశ పడినట్లయితే, పరలోకమునందు నిజముగా నాకు చెందువాటిని నేను కలిగివుండునట్లు భూమిపై నా శేష జీవితము "ఉప్పు" గానుండుట యొక్క వెలను లెక్కించుదును (లూకా 16:12).

## చర్చించుట కొరకైన ప్రశ్నలు

1. యేసు శిష్యులుగా వుండవలెనని కోరుకొనుచున్న ప్రజలు తమ జీవితములలో అనేక సవరణలు చేసుకొనవలసిన అవశ్యకతయున్నది, అట్టివాటిని ఈ పాఠము నుండి నాలుగింటిని పేర్కొనుము?
2. లూకా 14:26 నందు "ద్వేషము" అను పదము యొక్క యేసు అర్థము ఏమై యున్నదో ఎట్లు అర్థము చేసుకొందుము?
3. "తన సిలువనెత్తుకొని వెంబడించుము" అను వాక్యమునందలి యేసుయొక్క అర్థము యేమిటో వివరించుము. యేసుయొక్క అర్థము యేమై యున్నదో వివరించు పాతనిబంధన గ్రంథమునందలి ఒక వ్యక్తిని పేర్కొనుము?
4. తన సిలువనెత్తుకొనుటకు సమరయు ఎట్లు ఒక ఉదాహరణయై యున్నాడు?
5. సమాజము నందు దైవప్రేమ (అగాపె, agape) ఉనికి లేని పరిస్థితులు యేర్పడి నప్పుడు, ఎట్లు ఈనాణ్యమైన ప్రేమ పురికొల్పబడును?
6. ఘనత మరియు మహిమ అను పదముల యొక్క అర్థము నందలి వ్యత్యాసము యేమైయున్నది?
7. ఒక వ్యక్తి యొక్క సాంఘిక అంగీకారము పైప్రశ్న సమాధానముతో పనిచేయునదై యుండవలసిన అవసరమేమైయున్నది?
8. యేసు "మొదటి వారు కడపటివారవుదురు, కడపటివారు మొదటివారగుదురు" అని చెప్పినప్పుడు దేనిని గూర్చి యేసు మాట్లాడుచుండెనో వివరించుము?
9. క్రైస్తవులు సేవకుని పాత్రను అంగీకరించుటకు ముందు, దేవుని పట్ల మన వైఖరి యేలాగుండవలెను?
10. ఎటువంటి ఆలోచనలో క్రైస్తవులు ఒక ప్రత్యేకమైన సేవకులైయున్నారు?
11. క్రైస్తవులు ధనమును మరణము తరువాత జీవితమునకు సంబంధించి ఎట్లు దృష్టించవలెను?
12. క్రైస్తవులు ఇతరులకు వచ్చు శ్రమలనే ఎదుర్కొందురు, అవి తీవ్రమైనవై యుండును. అట్లు ఎదుర్కొన్న మన పాఠమునందు ప్రస్తావించబడిన బైబిలు నందలి ఇద్దరు వ్యక్తులను గూర్చి పేర్కొనుము?
13. దేవుడు, అదేవిధముగా క్రైస్తవులు, ఏ వ్యక్తి నరకమునకు వెళ్ళవలెనని కోరుకొనరు. ఈ వెలుగులో ఎందుకు అనేక సంఘములు లోకమునకు సువార్తను తీసుకొని వెళ్ళవలెనను యేసు ఆజ్ఞాపించిన పనికి తక్కువ ప్రాముఖ్యతనిచ్చుచున్నారు?
14. విశ్వాసము ద్వారా నీతిమంతులుగా తీర్చబడుదుమను కృపకు సంబంధించిన బోధకు సంబంధించి వెలను లెక్కించు పనిని ఒక క్రైస్తవుడు ఎట్టివిధముగా ఎదుర్కొనును.?
15. దేవుని ప్రజలు తన శిష్యులుగా వుండుట యొక్క వెలను లెక్కించుటను "ఉప్పు"ను గూర్చిన తన పోలికతో యేసు ఎందుకు ఉపమానము చెప్పెను?